అమృతాంజనము
నొప్పి
వాపులకు
దివ్యౌషధము
అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7.

Regd. No. M. 1118

సంపుటం 46. సంచిక 64

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

కైవారగాం ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
శిరోబాధలనునివారించును

శుక్రవారం 5-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

మూడో ప్రణాళికలో ప్రభుత్వంచే విస్తృతంగా టోకు వ్యాపారం

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వానికి స్వస్తి

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం సాగించ కాంగ్రెసు నిర్ణయం

ఎర్నాకులమ్, జూన్ 3: "కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అధికారంనుంచి తొలగించే నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం సాగించడానికి" కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నేడు నిశ్చయించినది.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నేడు ఇక్కడ సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిగురించి ఆరు గంటలసేపు చర్చలు జరిపినది. సమావేశానంతరం పైన సూచించిన విధంగా నిర్ణయం జరిపినట్లు కార్యదర్శి డాక్టర్ హెన్రీ ఆస్టిన్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈ ఉద్యమాన్ని ఏ తేదీని ప్రారంభించేది, ఏ రూపంగా సాగించెది ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ రెండు రోజులలో ప్రకటిస్తారని డాక్టర్ ఆస్టిన్ అన్నారు.

"రాష్ట్రంలో పాలన సాగించే అధికారాన్ని కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం కోల్పోయినదనే నిశ్చితమైన అభిప్రాయానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం వచ్చిన"దని కూడా డాక్టర్ ఆస్టిన్ చెప్పారు.

ఉద్యమం ప్రారంభం సందర్భంలో ఆ రోజున ప్రత్యేకంగా ఉత్సవాలు జరపడానికి కూడా ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిశ్చయించింది.

ప్రదేశ్ కాంగ్రెసు కార్య నిర్వాహకవర్గ సభ్యులు ఇటీవల ఉదక మండలంలో కేరళ రాజకీయ పరిస్థితి గురించి కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీతోను, ఇతర కాంగ్రెసు నాయకులలోను చర్చలు జరిపారు. వారు కాంగ్రెసు అగ్ర నాయకుల అభిప్రాయాలను ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి ఎరుక పరిచారు.

కేరళ శాసనసభ కాంగ్రెసు పక్షానికి ఉప నాయకుడుగా ఉన్న శ్రీ పి. టి. ఉమ్మర్ కోయాను ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఇదివరకే ఏర్పాటు చేసిన కార్యాచరణ సంఘం సభ్యుడుగా నియమించారు.

కార్యాచరణ సంఘంలో ఈ దిగువ పేర్కొన్నవారుసభ్యులు: శ్రీయుతులు ఆర్. శంకర్, పి. టి. థాకో (కేరళ శాసనసభ కాంగ్రెసు పక్షం నాయకుడు), పి. పి. ఉమ్మర్ కోయా, పాణంపల్లి గోవిందమీనన్, పి. ఎమ్. జేవన్.

అజయ్ ఘోష్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 3: కేరళలో ప్రతికూలపక్షులవారు తలపెట్టిన ఉద్యమం అసలులక్ష్యం కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టటమేనని, రాష్ట్రవ్యాప్తంగా అశాంతి లేగకొట్టి కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని కోరాలని ఆ పక్షాలు నిర్ణయించుకొన్నాయనీ భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ఒక అభిప్రాయం వెల్లడించారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమ నిజస్వరూపం' అనే శీర్షికక్రింద శ్రీ ఘోష్ 'న్యూయేజ్' పత్రికకు ఒక వ్యాసం వ్రాశారు. ఈ వారం చివరలో ఆ పత్రికలో వెలువడనున్న ఆ వ్యాసాన్ని పార్టీ కేంద్ర కార్యాలయంవారు యిక్కడ యివాళే నేడు ప్రచురించారు. అందులోనే శ్రీ ఘోష్ అభిప్రాయం వెల్లడించారు.

కమ్యూనిస్టుపార్టీ యీనెల 8 నుంచి 14 వరకూ జరిగేమంతటా కేరళ వారం జరుపుతుందని, కేరళలోని ప్రజాస్వామిక ప్రభుత్వానికి అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించటానికి ప్రయత్నిస్తుందనీ శ్రీ ఘోష్ నేడు ప్రకటించారు.

జపాన్ మతాచార్యుని ఆత్మహత్య

టోకియో, జూన్ 3: హిరోషిమా నివాసి అయిన జపానీసు బౌద్ధమతాచార్యుడు శ్రీహిడియో కొబయాషీ యీ వేళ జపాన్ ప్రధాని గృహంవద్ద 'హారకిరి' (ప్రేవులు బయటపడేటట్లు కత్తితో పొడుచుకొని ఆత్మహత్య చేసుకొనడం) చేసుకొన్నాడు. ఆయన ప్రధాని శ్రీ నొబుసూకే కిషీకి ఒక బహిరంగ లేఖ పంపారు. శ్రీ కిషీని మూడాలని కోరారు.

ఆ లేఖలో అమెరికా, జపాన్ దేశాల భద్రతాసంధిపట్ల, జపాన్ పునరాయుధీకరణం పట్ల బౌద్ధమతాచార్యుడు ఆక్షేపణ తెలియపరిచారు. ప్రధాని గృహద్వారకుడు ఆ లేఖగురించి ఒక పోలీసు ఉద్యోగితో సంప్రతించుచూ ఉండగా బౌద్ధమతాచార్యుడు కత్తితో పొట్టలోను, మెడమీద పొడుచుకొన్నారు. ఆస్పత్రిలో చేర్చినతరువాత మృతిచెందారు. అణ్వస్త్రపరీక్షలపట్ల నిరసన కలిబుద్ధడానికి క్రిందటి వేసవిలో హిరోషిమా నుంచి టోకియో వరకు ఏర్పాటుచేసిన "శాంతి ఈతేగింపు"లో ఆ బౌద్ధమతాచార్యుడు పాల్గొన్నాడు.

10 వేలకోట్ల ఖర్చుకు అంచనా: కాంగ్రెస్ సదస్సు సూచనలు

గుప్త బంగారం సేకరణకు ఆలోచన

ఉదకమండలం, జూన్ 3: తృతీయ ప్రణాళికకు 10 వేల కోట్ల రూపాయలదాకా అంచనా వేశారు.

కొన్ని నిర్ణీత వస్తువులను తీసుకొని వాటిలో టోకు వ్యాపారం సాగించటంద్వారా ప్రభుత్వమే యీ మొత్తంలో చాలాభాగం ఆర్జించాలని అఖిలభారత కాంగ్రెస్ సంఘానికి చెందిన ప్రణాళికా సదస్సు సూచించింది.

దేశంలో దాచిఉంచబడిన బంగారాన్ని సేకరించాలని గూడా ఆలోచన జరుగుతున్నది.

కొన్ని పరిశ్రమలను పెట్టుబడి దారీరంగానికి నిర్దేశించి, మిగతా వాటిని ప్రభుత్వరంగానికి విడిచిపెట్టటానికి వీలుగా భారతప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని సవరించాలని యీ సదస్సులో ఒక ప్రతిపాదన వచ్చింది. జాతీయాదాయాన్ని శీఘ్రం పెంచటమే తృతీయ ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా ఉంటుంది.

భారత కాంగ్రెసు సంఘానికి చెందిన ప్రణాళికాసదస్సు, తన పరిశీలక సంఘాలు సమర్పించిన వివిధ నివేదికలపై చర్చ ప్రారంభించింది. దేశంలోని సాధన సంపత్తిని గురించిన నివేదిక ముందు చర్చకు వచ్చింది. రాత్రి భోజనాలు ముగిసిన పిమ్మట ఒక గంటపై చిలుకు కూర్చొని, సదస్సు యీ నివేదిక పరిశీలనను పూర్తిచేసింది.

భారత మేధా సంపత్తి స్థాయికి తగిన సామ్యవాద వ్యవస్థకు రేపటి సదస్సు సమాజేశం ఒక నిర్దిష్ట స్వరూపాన్ని యివ్వవచ్చునని తెలుస్తున్నది. ఈ వ్యవస్థ, ఆర్థికాధికారం కేంద్రీకృతం కాకుండా నిరోధించి, తగు విధమైన నియమ నిబంధనలను, అజమాయిషీని ప్రవేశపెట్టే సూచనలు గోచరిస్తున్నాయి.

రెండవ ప్రణాళికలో వివిధ ప్రాంతీయులకు ఏవి ప్రాధాన్యాల ప్రకారం ద్రవ్యాన్ని కేటాయిస్తున్నారో, మూడవ ప్రణాళికలోగూడా, స్థూలంగా అవే సిద్ధాంతాల ప్రకారం యీ కేటాయింపులు జరుగవచ్చు. అయితే యీ ప్రణాళికలో సంపాదించిన అనుభవం దృష్ట్యా, అక్కడక్కడ స్వల్ప మార్పులు, చేర్పులు ఉంటే ఉండవచ్చు. మూడవ ప్రణాళిక స్వరూపాన్ని గురించి అఖిలభారత కాంగ్రెస్ ప్రణాళికా ఉపసంఘం, యింకా కొంత చర్చ జరుపుతుంది. ఈ చర్చవల్ల, అఖిల భారత కాంగ్రెసు, సెప్టెంబరు మాసాంతానికి సమాజేశమయ్యే నాటికి తృతీయ ప్రణాళిక సమగ్ర స్వరూపం ఒకటి లభిస్తుందని భావిస్తున్నారు.

వచ్చే జనవరిలో జరుగనున్న బెంగుళూరు కాంగ్రెస్ సమావేశానికి మూడవ ప్రణాళిక పూర్తి సమగ్ర తయారవుతుందని తెలుస్తున్నది.

ఈ ప్రణాళికకు 10 వేల కోట్ల రూపాయలదాకా అంచనా వేస్తున్నారు. ఇందులో 6500 కోట్ల రూపాయలను ప్రభుత్వ రంగంలోను, మిగతా మొత్తాన్ని పెట్టుబడి దారీ రంగంలోను వినియోగిస్తారు.

ఈ ప్రణాళికా నిర్వహణకు అదనంగా కావలసిన ద్రవ్యాన్ని ఏ

(2 వ పేజీ చూడుడు)

కేరళ పరిస్థితి: శ్రీ నెహ్రూ ఆందోళన

కేరళమంత్రి ప్రకటన

ఉదకమండలం, జూన్ 4: కేరళలో శ్రీ మన్నత్ పద్మనాభాన్ ప్రారంభించనున్న ఉద్యమం ఘాసిస్టు ఉద్యమమని కేరళ న్యాయశాఖమంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణా అయ్యర్ నేడు విమర్శించారు.

శ్రీ కృష్ణా అయ్యర్ నిన్న ఇక్కడికి వచ్చారు. నిన్న రాత్రి రాజధర్మ ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని, కేరళలోని ప్రస్తుత పరిస్థితిని ఎరుక పరిచారు. కేరళలో సంఘటనల పట్ల శ్రీ నెహ్రూ ఆందోళన వెలిబుచ్చారని శ్రీ కృష్ణా అయ్యర్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

"నాయర్ సేవాసంఘం, క్రైస్తవ మతాధికారులు ప్రారంభించే హింసాకాండను అణచివేయగల శక్తి ఉన్నదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. అసాధారణపరిస్థితి ఏర్పడితే కేంద్రప్రభుత్వం సహాయంతో శాంతి భద్రతలు కాపాడి ప్రజాసర్వతోముఖాభివృద్ధి చేయవచ్చు" నని, సాయుధబలాల సహాయం కోరే పరిస్థితి ఏర్పడదని ఆశిస్తున్నట్లు శ్రీ కృష్ణా అయ్యర్ చెప్పారు.

న్యూఢిల్లీ, జూన్ 3: భారత విద్యామంత్రిగా ప్రొఫసర్ హుమయూన్ కబీర్‌ను రష్యా ప్రభుత్వం తమ దేశంలో పర్యటనార్థం ఆహ్వానించింది.

ఈ సంవత్సరంలో ఎప్పుడో, ఆయన రష్యాలో రెండు వారాలపాటు పర్యటనకోసం బయలుదేరిపోతారు.

అగ్రనాయక సమావేశం జరిగే అవకాశం

జెనీవా చర్చల ధోరణినిబట్టి కనుపించదని ఐసెన్‌హోవర్

వాషింగ్టన్, జూన్ 3: అధినాయక సమావేశాన్ని జరిపించవలసినంతటి అభివృద్ధి ఏమీ జెనీవాలో జరుగుతున్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సభలో కన్పించడంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

రష్యావారికి పెక్కి చెబుతున్నంత గట్టిగా ఈ సమావేశం జరగాలనిపిస్తున్నదితానుచెప్పలేనని, కొన్ని పెలలక్రితం అయితే వారి భావం ఈ విషయంలో గట్టిగావున్నదని. ఇప్పుడుమాత్రం అట్లా కన్పించడంలేదని ఆయన చెప్పారు. "ఈమధ్య రష్యా ప్రధానమంత్రి శ్రీ నికితా క్రుష్చేవ్ చేసున్న ప్రసంగాలు కొన్ని ప్రపంచప్రజలకు తగ్గించడానికి అనుకూలంగా వుండటంలేదు. జనీవా సభలు సరిగ్గాకొనసాగడానికి గూడా అని అనుకూలంగా వుండటం లేదు" అన్నారు.

బెర్లిన్ విషయంలో ఏదో ఒకటి కుదిరితేనేగాని, అధినాయక సమావేశం జరిగేందుకు వీల్లేదని మీ అభిప్రాయమా అని కొందరు విలేఖరులు ప్రశ్నించగా, తన ఉద్దేశం అదికాదని శ్రీ ఐసెన్‌హోవర్ సమాధానం చెప్పారు.

అయితే జర్మనీ ఏకీకరణాన్నిగురించి ఏదో ఏర్పాటు కుదిరితేనే, అధినాయక సమావేశం జరిగేందుకు వీల్లేదని మీ అభిప్రాయమా అని కొందరు విలేఖరులు ప్రశ్నించగా, తన ఉద్దేశం అదికాదని శ్రీ ఐసెన్‌హోవర్ సమాధానం చెప్పారు.

అయితే జర్మనీ ఏకీకరణాన్నిగురించి ఏదో ఏర్పాటు కుదిరితేనే, పశ్చిమ బెర్లిన్‌లో పాశ్చాత్య దేశాల సాయుధ బలగం కిందట్లే పనులు ఏమీ జరగరాదని, అట్లా పనిజరిగే వీలుకల్పించిన ప్పుడే అధినాయక సమావేశం జరిగే వీలు వుంటుందని ఆయన చెప్పారు. అంతేగాని ఎవరో భయపెట్టి, జరగమంటే, ఈ సమావేశం జరగదు అన్నారు.

అభివృద్ధి అనేది కన్పిస్తే, ఎన్ని అధినాయక సమావేశాలకైనా నేను పోజరవుతాను అని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

జనీవాసభా ప్రారంభంలో అమెరికా విదేశాంగమంత్రి చేసిన ప్రసంగాన్ని శ్రీ ఐసెన్‌హోవర్ మెచ్చుకొన్నారు. బెర్లిన్ తగాదాను రష్యావారు సృష్టించారని, అందువల్ల జర్మన్ ఏకీకరణాన్ని గురించి ఏదో తేలేదాక, పశ్చిమ బెర్లిన్ పాశ్చాత్యుల చేతుల్లో భద్రంగా వుండకతప్పదని ఆయన విశదం చేశారు.

చిట్టెలుకలతో రోదసి యాత్ర: రాకెట్ ప్రయోగ వైఫల్యం

కాండెన్‌బర్గ్ విమాన సైన్య కేంద్రం (కాలిఫోర్నియా), జూన్ 3:—భూమిమీదట్టూ పరిభ్రమించిన తరువాత సురక్షితంగా తిరిగి భూమికి తీసుకొనివచ్చే సంకల్పంతో రాకెట్‌లో నాలుగు నల్లని చిట్టెలుకలను ఉంచి అంతరిక్షం వ్యోమాస్త్రశాఖ అధికారి కర్నల్ లోకి విడిచారు. కాని రాకెట్ రిచర్డ్ కర్టిస్ చెప్పారు. కాస్మిక్ భూమిచుట్టూ పరిభ్రమణ ప్రారంభించకపోవడం మూలంగా యీ దానికి నల్లటి ఎలుకలను ఎన్ను ప్రయత్నం విఫలమైనదని అతడు కొన్నారు. ఆ ప్రభావానికి నల్లని వాత మూడుగంటలకు స్పష్టమైనది. నెంట్రుకలు తెల్లపడతవి.

రాకెట్‌నుంచి రావలసిన శబ్ద సంకేతాలు రాలేదని, రాకెట్ గతి ఏమైనది తెలుసుకొనడానికి ప్రయత్నించమని ప్రపంచంలో అంతటా ఉన్న పరిశీలక కేంద్రాలను కోరినట్లు అమెరికా విమానబలానికి చెందిన వ్యోమాస్త్రశాఖ అధికారి కర్నల్ రిచర్డ్ కర్టిస్ చెప్పారు. కాస్మిక్ రేడియేషన్ ప్రభావం తెలుసుకొనడానికి నల్లటి ఎలుకలను ఎన్నుకొన్నారు. ఆ ప్రభావానికి నల్లని వాత మూడుగంటలకు స్పష్టమైనది. నెంట్రుకలు తెల్లపడతవి.

మైసూరు అసెంబ్లీకి గంగిరెడ్డి ఎన్నిక

చెల్లదని తీర్పు

బెంగుళూరు, జూన్ 3: క్రిందటి ఎన్నికల్లో కోలార్ జిల్లా చింతామణి నియోజకవర్గంనుంచి మైసూర్ శాసనసభకు ఎన్నిక అయిన శ్రీ టి. కె. గంగిరెడ్డి ఎన్నికను, మైసూర్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు త్రోసిపుచ్చింది.

శ్రీ గంగిరెడ్డి, కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుతో గెలుపొందిన స్వతంత్రాభ్యర్థుడు.

ఈ నియోజక వర్గంలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యం. సి. ఆంజనేయ రెడ్డి, ఎన్నిక న్యాయస్థానానికి అర్జీదాఖలుచేయగా, ఏ న్యాయస్థానం, దానిని కొట్టివేసింది. దీనిపై శ్రీ ఆంజనేయ రెడ్డి హైకోర్టుకు అప్పీలు చేసుకున్నారు. ఈ అప్పీలుపై డివిజన్ బెంచి పై విధంగా తీర్పు చెప్పింది.

హేగ్‌లోని భారతరాయబారి శ్రీ టివీ మృతి

దిపేగ్, జూన్ 3 ఇక్కడ భారత రాయబారిగా వుంటున్న శ్రీ జాన్ ఎ తివీ ఈ రాత్రి గుండెజబ్బువల్ల మరణించారు.

ఈ రోజు సాయంత్రం 6 గంటల వరకూ శ్రీ తివీ ఎట్టి సుస్తీ లేకుండా కులాసాగా వున్నారు. వున్నట్టుండి గుండెజబ్బు వచ్చి, కొద్ది క్షణాలలోనే విగతజీవులయినారు.

శ్రీ తివీ 1957 డిసెంబరు 6 నుంచీ ఇక్కడ రాయబారిగా వుంటున్నారు.

ఇండోనేషియాలో సైనిక పాలన ప్రారంభం

జకార్తా, జూన్ 3: రాజకీయ కార్యకలాపాలన్నిటినీ నిషేధిస్తూ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హారిస్ నాసుషన్ జారీచేసిన ఉత్తరువు నేడు అమలులోకి వచ్చింది. ఈ రోజున సర్వసేనాని వేరొక ఉత్తరువు జారీ చేశారు. అధ్యక్షుడు సోకర్నో సూచించిన పరిమిత ప్రజాస్వామిక పథకాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించక పోవటంతో దేశంలో అలజడి పుట్టిందనీ, దీనిని నివారించకపోతే దేశం నాశనమవుతుందని ఆ ఉత్తరువులో ఆయన పేర్కొన్నారు.

సేనలు వాటి వాటి స్థానాలలో సమాయత్తమై, ఉత్తరువులకు నిరీక్షిస్తూ వుండాలని ఆయన ఆజ్ఞాపించారు. ఎక్కడ ఏ వర్గం అశాంతి కలిగించినా తీవ్ర చర్య తీసుకోవలసిందిగా ప్రాంతీయ సేనానులకు ఆదేశించారు.

సచివాలయంలోని తెలంగాణా ఉద్యోగులు

ప్రమోషన్ విషయంలో సౌకర్యాలు

హైదరాబాదు, జూన్ 3: ఆంధ్ర సచివాలయ నిబంధనలను అమలుపర్చినఫలితంగా ఏర్పడిన ఇబ్బందులను తొలగించే ఉద్దేశ్యంతో ప్రమోషనుల విషయంలో తెలంగాణా ఉద్యోగులకు కొన్ని మినహాయింపులు ఇస్తూ ప్రభుత్వంవారు ఉత్తర్వులు జారీచేశారు. 1956 నవంబరు 1 నుండి ఆంధ్రా సచివాలయ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

ఈ ఉత్తర్వులననుసరించి పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోని టైపిస్టులను, స్టెనోటైపిస్టులను ఇతరవిధంగా అర్హులైవుంటే పబ్లిక్ సర్వీసుకమిషన్ వారి హోర్ పేపరు టెస్టుప్యాసు కాకపోయిననూ అప్పరు డివిజన్ గుమాస్తాలుగ నియమించవచ్చును. అయితే వీరు ప్రమోషను పొందిన రెండు సంవత్సరాలలోగాగాని లేదా 1960 నవంబరు 1 వ తేదీలోగాగాని పైటెస్టు ప్యాసు కావాలి.

అప్రెంటిస్ పరీక్షగాని, లాప్రాక్టీసు, ప్రాసీజరు పరీక్షనుగాని ప్యాసుకాకపోయినప్పటికీ తెలంగాణాలోని అప్పర్ డివిజన్ గుమాస్తాలను లాడిపార్టుమెంటులో సూపరింటెండెంట్లుగా ప్రమోటు చేయవచ్చును. అయితే వారు ప్రమోషను జరిగినతరువాత సంవత్సరంలోగా పై అర్హతలను సంపాదించాలి. లేకపోతే మరల పూర్వపు ఉద్యోగానికి తగ్గిస్తారు.

ఈ మినహాయింపులు 1956 నవంబరు 1 నుండి అయిదేళ్లు అమల్లోవుంటాయి.

రెవిన్యూ అర్హత లేనంతమాత్రాన తెలంగాణా ఉద్యోగి రెవిన్యూ డిపార్టుమెంటులో సూపరింటెండెంటుగా నియమించబడడానికి అవకాశం కొజాలడు. అయితే 1962 నవంబరు 1 తేదిలోగా ఈ అర్హతను సంపాదించని వారిని ప్రమోటుచేయరు, ఒకవేళ చేసివుంటే తగ్గించేస్తారు.

ఇదేగాక రెవిన్యూ డిపార్టుమెంటులో తెలంగాణాకు చెందినవారు హైదరాబాదు నిబంధనలక్రింద రెవిన్యూ గుమాస్తాల డిపార్టుమెంటల్ పరీక్ష ప్యాసయివుంటే, ప్రమోషన్ సందర్భమున పార్టు 1, 2, 3 టెస్టులనుండి మినహాయింపు ఇస్తారు. ఇలాగే అరిక శాఖలో సెక్రటేరియట్ ట్రయినింగ్ పరీక్ష ప్రాసయినవారికి మినహాయింపు ఇచ్చారు. వారు ప్రమోషన్ కోసం సబార్డినేటు సర్వీసుల అకౌంటు టెస్టు ప్యాసు కావనవసరంలేదు. అప్పర్ డివిజన్ గుమాస్తా ప్రమోషన్‌కు అవసరమైన టెస్టు ప్యాసవుటకు 1960 నవంబరు 1 వరకు వ్యవధి ఇచ్చారు.

కర్షకుల సౌకర్యార్థం వేరే బ్యాంకు

భోపాల్, జూన్ 3: కర్షకులకు పరపతి, ఇతర సౌకర్యాలు కలిగించే నిమిత్తం 20 కోట్ల రూపాయలు పెట్టుబడితో కర్షకుల బ్యాంకు నొకదానిని స్థాపించాలని భారత ప్రభుత్వం ఉద్దేశించింది.

ఈ సంగతిని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ మొన్న సోమవారంనాడు మండలేశ్వరలో జరిగిన ఒక కర్షక సమావేశంలో వెల్లడించారు.

ఐ. ఏ. ఎస్. కోచింగ్ లెక్చర్లు

మామూలు ప్రకారం ఉస్మానియా గ్రాడ్యుయేట్సు అసోసియేషన్, వారు ఐ. ఏ. ఎస్. మరియు ఇతర పోటీ పరీక్షలకు తరగతులు, కోచింగ్ లెక్చర్లు యేర్పాటుచేయుదురు. ప్రఖ్యాతి నాయకులు, లెక్చరర్లు, లెక్చర్లనుయిచ్చి, తరగతుల నడుపుదురు. ఈ అవకాశమును ఉపయోగించుకొనువారందరు, యీ లెక్చర్లు తరగతులకు ఉచితంగా హాజరుకావచ్చును. అపాయింట్‌మెంటు ఆఫీసులో లభించు ఫారములో మీ దరఖాస్తుఫారము పంపి, మీ పేర్లు 5-6-59 తేదీలోగా రిజిస్టరు చేయించుకొనండి.
ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, ముకరంజాహీరోడ్, హైదరాబాద్ – (ఏ. పి.)
ఫోన్: 45583.

Andhra Matric

ఆంగ్లమాధ్యమ తక్కిన పుస్తకాలు తెలుగులో చదివి పరీక్ష తెలుగులో వ్రాయవచ్చును. 4-వ ఫారం Standard కలవారు చేరవచ్చును.

Banaras Matric

వయఃపరిమితి లేదు. స్కూల్ సర్టిఫికేట్ అక్కరలేదు. లెక్కలు విడువ వచ్చును. 4-వ ఫారం Standard కల బాలికలు మాత్రమే చేరవచ్చును.

సమక్షమునగాని, పోస్టుద్వారాగాని చదువ వచ్చును. పరీక్షలో జయమున కుత్తరవాదము. అతిసమర్థులు, అనుభవనీయులగు 40 మంది అధ్యాపకులు, ఆదర్శనీయమగు హాస్టల్.

పూర్తి వివరములకు 40 న. పై. స్టాంపులతో వ్రాయవలయును.

Murthy's Tutorial Institute,
Luz, Mylapore, MADRAS-4.

గుంటూరు పంచాంగం

విశ్వావసు సం॥ వైశాఖ బు॥ చతుర్దశి 1959 సం॥ జూన్ 5 శుక్రవారం
శు॥ చతుర్దశి 15-6 కృత్తిక 17-44 శే. వ. 6-1 శు.
బు॥ అమావాస్య జూన్ 6 శనివారం
శు॥ అమావాస్య 17-23 రోహిణి 20-34 వర్జ్యం 11-37 ల 13-24 శు వర్జ్యం రా 2-46 ల 4-32 శు.

ఆంధ్రపత్రిక

ఒంటిలేయని యెంచరించిన
నరవర యుత్రియము రన మనంబున కగు దా
నా వలంబ నవి సియకునికి
వరాయణము పరమదర వతముల కెల్లన్
(మహాభారతము)

విశ్వావసు సం॥ వైశాఖ బు॥ చతుర్దశి
శుక్రవారం

ఉద్యోగుల వైఖరి

రాష్ట్రప్రభుత్వం తమపట్ల సానుభూతి రహితమైన విధానం అవలంబిస్తున్నదని నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సమిష్టి కార్యాచరణ సంఘం ఆరోపణ చేస్తున్నది. సమ్మె జరిపేనిపయమై రాష్ట్రంలోని ఉద్యోగు లందరి అభిప్రాయం ఏవిధంగా వున్నదో తెలుసుకోడానికి ఈ నెలాఖరుకు గడువుకూడా నిర్ణయించింది. కార్యాచరణసంఘంలో సచివాలయ ప్రతినిధులు, ఉపాధ్యాయసంఘ ప్రతినిధులు తదితరులువున్నారు కాబట్టి దీనిసర్వప్రాతినిధ్యస్వభావం విషయంలో సందేహంలేదు. ఇంత బహుళ ప్రాతినిధ్యం కలిగిన సంఘం ఏ నిర్ణయాలు చేసినప్పటికీ అవి బాధ్యతాయుతమైన వి గా వుండడం అవసరం. వేగిరపడి ఏవిధానాన్ని నిర్ణయించినాదాని భవిష్యత్పరిణామాలన్నిటికీ వారు సిద్ధపడివుండవలసివస్తుంది. సమ్మె సాగించాలన్న ధోరణికి తమ ఆలోచనలో స్థానం ఇవ్వడంగాని, అందుకు అవసరమైన అభిప్రాయసేకరణ జరపాలని నిర్ణయించడంగాని ప్రస్తుత పరిస్థితులలో ఏమాత్రంసమంజసమైన పనిగా తోచదు, ఈనెల 21,22 తేదీలలో సభలు, సమావేశాలు, ప్రదర్శనలు సాగించి ప్రభుత్వవైఖరిపట్ల తమ నిరసన భావం వ్యక్తీకరించాలని చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం బెదరింపుగానే భావిస్తుంది.

ఫిబ్రవరి ఆఖరున జరిపిన 'గైర్ హాజర్ ప్రదర్శనం' వల్ల ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణంలో ఎంత అసౌకర్యం ఏర్పడింది, అటు ప్రభుత్వానికీ ఇటు ఉద్యోగులకూ తెలిసిన విషయమే. ఆనాడు ఉద్యోగులు తమ నిర్ణయం ఉపసంహరించుకొని సముచితమైన ధోరణికి వచ్చేలోపల పలుచోట్ల ప్రదర్శన కార్యకలాపం పూర్తి అయిపోనే పోయింది. తిరిగి ఇప్పుడుకూడా అదేమాదిరి పరిస్థితి తెచ్చిపెట్టడానికి ప్రయత్నించడం శ్రేయస్కరంకాదు.

ఫిబ్రవరి ఆఖరున జరిగిన ప్రదర్శనం సందర్భంలో నే ఉద్యోగులు వేతనసంఘ సిఫారసులపట్ల తమ అసమ్మతి వ్యక్తపరచడం, తమ కనీసకోర్కెలను అందజేయడం జరిగింది. సిఫారసులు పునఃపరిశీలనకు సమ్మతించి రాష్ట్రప్రభుత్వం మంత్రివర్గ స్థాయిలో ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేసింది. వారి నివేదిక కొమ్మన్నే ప్రభుత్వానికి అందనుంది. ఇది ప్రభుత్వానికి అందేలోపలే కార్యనిర్వాహక సంఘం ఎందుకింత తొందరపడి ప్రదర్శన జరపాలన్న నిర్ణయానికి వచ్చిందో బోధపడదు. నివేదికను తిరిగి పరిశీలించడంలో కొంత జాప్యం జరిగినమాట వాస్తవమే. ఇంతకాలం ఓపిక పట్టిన ఉద్యోగులు మరికొన్ని రోజులపాటు వేచివుండలేకపోవడం విచారకరమైన విషయం.

ప్రభుత్వంబెదరింపులకు లొంగదని ముఖ్యమంత్రి ఇదివరకే స్పష్టపరిచి వున్నారు; ఉద్యోగులు ఇప్పుడు తిరిగి ప్రదర్శనలకు ఉపక్రమించ దలిచారు. ఉభయపక్షాలలో ఈ ధోరణి మారనిపక్షంలో పరిస్థితిముందు ముందుఏవిధంగా పరిణమిస్తుందో చెప్పలేము. ప్రభుత్వం పాతసిఫార్సులను ఏవిధంగా సవరణ చేసేందీ ఇక ఏవిధమైన జాప్యం లేకుండా బయటపెట్టడం మంచిది; వాటిలో ఏవైనా చిన్న లోపాలువుంటే వాటిని ఉభయులూ ముఖాముఖి చర్చల ద్వారా ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో పరిష్కరించు కోడానికి ప్రయత్నించవచ్చు. అంతేగాని తెగేవరకూ బిగించడం ఉభయత్రా భావ్యమనిపించుకోదు.

ఉద్యోగస్తుల ప్రావిడెంటు ఫండు

1959-60 లో 3¾% వడ్డీ

న్యూఢిల్లీ, జూన్ 3: భారత ప్రభుత్వం ఉద్యోగస్తుల ప్రావిడెంటు ఫండు కార్మికుల సంఘంతో సంప్రదించి, దీనిలో పాలుపోసేవారికి వారి మొత్తంమీద, 1959-60 లో 3¾% వడ్డీనివ్వాలని నిర్ణయించారని కార్మిక ఉద్యోగ సాంకేతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేడొక పత్రికాప్రకటనద్వారా తెలియజేశారు.

1958-59 లో కూడా 3¾% వడ్డీనే ఇచ్చారు.

1958 లో ఆమలులోకి వచ్చిన ఉద్యోగస్తుల ప్రావిడెంటు ఫండుచట్టం 89 పరిశ్రమల్లోని 6900 సంస్థలకు వర్తిస్తుంది. దీనిమూలంగా 25 లక్షలఉద్యోగులకుపైగా లాభం పొందుతున్నారు. 1959 ఫిబ్రవరి ఆఖరునాటికి యీ నిధి మొత్తం రు 138 కోట్లకు పైచిలుకు వుంది.

భీంగ్లేప్రాంతానికి అభివృద్ధికేంద్రం

శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 2: విభాగాలు జిల్లా భీంగ్లే, మార్వాడ్ ప్రాంతాలకు అభివృద్ధి కేంద్రాన్ని కేటాయించాలని శాసన సభాసభ్యులు శ్రీ టి. అంజయ్య, జి. రంగారెడ్డి ముఖ్యమంత్రిని కలుసుకొని విన్నవించారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో శ్రద్ధ తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

శ్రీ అంజయ్య నిన్న నీటి పారుదల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావును కలుసుకొని ఆర్మూరు తాలూకాలో థార్‌పల్లి, చిన్నపల్లిమ్యా రోడ్డు నిర్మాణమును పూర్తి చేయించాలని కోరారు.

లారీ ప్రమాదంలో 5 గురి మరణం

మైసూర్ సరిహద్దుల్లో దుస్సంఘటన

హైదరాబాదు, జూన్ 4: మొన్న శనివారంనాడు బీదరువైపుకు వెడుతున్న భారీ లారీపైకిలకు తగులుకొని బోల్తా పడినందుకు అయిదుగురు మనుష్యులు చనిపోయారు.

మరణించినవారిలో సైకిలు మనిషి, లారీ డ్రైవరు, లారీ యజమాని వున్నారు.

జహీరాబాదు-బీదరుగోడ్డు మీదుగ లారీ వెళుతూవుంటే సైకిలు దానికి అడ్డం వచ్చిందనీ, సైకిలుమీదవున్నవానికి ప్రమాదంకలుగకుండా చూడటానికి ప్రయత్నించగా లారీ బోల్తా పడినట్లు తెలుస్తోంది.

ఈ ప్రమాదం జరిగినప్పుడు లారీలో వున్న నలుగురు మనుష్యులకు తీవ్రమైన గాయాలు తగిలి దరిమిలా వారు మరణించారు.

మైసూరు సరిహద్దులో ఈ ప్రమాదం జరిగింది. అందుచేత ఆ రాష్ట్రం అధికారులు పంచనామా జరిపించి మృతుల కళేబరాలను బంధువులకు అప్పగించారు.

వాతావరణం

మద్రాస్, జూన్ 4: గన్నవరం, కొండపిలంలలో అత్యధికోష్ణం 39 డిగ్రీల సెంటిగ్రేడుగా అయింది, రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్‌లో వాతావరణమంతా, తెలంగాణలో ఒకటి రెండు చోట్ల వాతావరణం, రాయలసీమలో పొడి, మధ్యకోస్తాంధ్రలో, నెల్లూరుజిల్లాలో కొద్ది చోట్ల వాతావరణం కలుగుతుంది.

పల్నాడులో గంగిరెడ్డిపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన

అభివృద్ధి కార్యక్రమాలలో తోడ్పడమని ఆర్థికమంత్రి విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 3: పల్నాడు తాలూకాలో గంగిరెడ్డిపల్లి రిజర్వాయరు పథకానికి శంకుస్థాపనచేస్తూ గ్రామాలలో తగాదాలతో కాలం వృథాచేసి కోర్టులకు తిరుగుతూ డబ్బు వృథాచేయవద్దని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి సలహా చెప్పారు. గ్రామంలో ఆధునిక సౌకర్యాలన్నీ సమకూర్చుకోడానికి వీలుగా అభివృద్ధి పనులలో పోటీ పడవలసినదిగా ప్రజలకు మంత్రి హితవు చెప్పారు.

గుంటూరుకు 75 మైళ్ళ దూరంలోని గంగిరెడ్డి పల్లిలో జరిగిన ఈ సభకు ఇరుగుపొరుగు గ్రామాలప్రజలూ, ప్రధాన ఇంజనీర్లు శ్రీయుతులు జి. ఎ. నరసింహారావు, వెంకట్రామన్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు శ్రీయుతులు సి. కృష్ణారెడ్డి, వి. సూర్యనారాయణ గారలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. సుబ్బారావు; డెప్యూటీ కలెక్టరు శ్రీ ఎమ్. పి. లూక్ తిదితరి అధికారులూ సభకు వచ్చారు.

ఈ పథకానికి రు 6 లక్షలు అవుతుంది. గుంటూరు కర్నూలు జిల్లాలలో చాలా వెనుకపడిన ప్రాంతాలకు ఇది ఉపయోగపడుతుంది; వ్యవసాయానికి నీళ్లు సప్లయి చేయడంతోపాటు మంచినీళ్లుకూడా సప్లయి చే స్తారు. చాలా శతాబ్దాలుగా నీళ్ళులేక ఇబ్బంది పడుతున్న పశువులకు పుష్కలంగా నీళ్ళు సప్లయి అవుతవి. ఇంతవరకూ గంగిరెడ్డి పల్లి గ్రామస్థులు రెండెడ్డు బండ్లలో అక్కడికి రెండు మైళ్ళదూరాన తప్పలపాడు నుంచి మంచినీళ్ళు తెచ్చుకోవలసి వస్తోంది. నాగార్జున సాగరం కంటే మెరక ప్రాంతంలో గ్రామం ఉన్నందున ఆ ప్రాజెక్టు ఆ గ్రామానికి ఉపయోగపడదు.

యెర్రవాగుకు గంగిరెడ్డి పల్లివద్ద ఈ పథకం ప్రకారం రిజర్వాయరు నిర్మిస్తారు. యెర్రవాగు అప్పుడప్పుడు వరదవచ్చే వాగు. పల్నాడు తాలూకాలెల్లుర్తి ఫిర్కా రిజర్వు అడవులలోని కొండలలో పుట్టి ఈ రిజర్వాయరు నిర్మాణ స్థలానికి దిగువన 12 మైళ్ళ దూరంలో చంద్రవంకతో కలుస్తోందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కృష్ణారెడ్డి తన నివేదికలో వివరించారు. దీనివల్ల 525 ఎకరాలభూమి సాగులోకి వస్తుంది. రిజర్వాయరు నిర్మాణంవల్ల 34 ఎకరాల మెట్టభూమి మునిగిపోతుంది. ఇదికాక, పంటకాలువల తవ్వకానికి ఇంకోమూడు ఎకరాల భూమి అవసరం. ఆ భూమికి 3,425 పరిహారం ఏర్పాటు చేశారు. పథకమంతా పూర్తి అయ్యేటప్పటికి రు 1,50,000 చొప్పున 263 టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండుతవి.

మండల కాంగ్రెసు, జిల్లాభూదాన సమితి, పంచాయతీబోర్డు తరపున ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి స్వాగతపత్రాలు సమర్పించారు. చాలా వెనుకపడిఉన్న ఆ ప్రాంతంలో వివిధగ్రామాల ప్రజలకు తింతి, విద్యుచ్ఛక్తి రవాణాసౌకర్యాలను ఏర్పాటుచేయిందవలసినదిగా కోరారు. ఆ రిజర్వాయరుకు "బ్రహ్మానంద రిజర్వాయరు" అని పేరు పెట్టించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షతవహిస్తూ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇట్లా అన్నారు: "గుంటూరు జిల్లాలో ఇది చాలావెనుకపడిన ప్రాంతం. మరి తెలంగాణాలో చాలాప్రాంతాలు ఇంతికన్నకూడా వెనుకపడి ఉన్నవి. ఇక్కడి ప్రజలు కొంతివాగ రీకులుగా కనిపిస్తున్నారు. వెనుకపడిన ప్రాంతాలలో సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు డబ్బుపెచ్చించి చెబితే విషయంలో ప్రభుత్వం వెనుకాడదు. రాష్ట్రంలోని వెనుకపడిన ప్రాంతాలన్నింటి పితిగతులనూ బాగు చెయ్యడం ప్రభుత్వ విధానం. ఈ రిజర్వాయరు నిర్మాణం ఒకేమోడాలో పూర్తిఅవుతుంది. ఇటువంటి చిన్న పథకాలన్నింటినీ ఒక సంవత్సరంలో పూర్తి చెయ్యాలని ప్రభుత్వ సంకల్పం."

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇట్లా చెప్పారు: "అంత గిట్టుబాటు పథకం కాకపోయినా, చాలాఇబ్బంది పడుతున్న ప్రజలకు కొంతిసహాయం చేసే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అనులు జరిపిస్తోంది. మనకు చాలా చిక్కులు ఉన్నవి కనుకనే కోరికలు కూడా చాలా ఉంటూంటవి. తమ స్థితిగతులు బాగుపడాలని వెనుకపడిన ప్రాంతాలలోని ప్రజలు అభిలషిస్తున్నారు అయితే ప్రభుత్వం దగ్గర ఇంద్రజాలం వంటిదేమీ లేదని ప్రజలు గమనించి కొంత ఓపికపట్టాలి. ఒకదాని తరువాత ఒకటిగా సమస్యలన్నీ పరిష్కారమై కొంతి సుఖాలు వెలకొనగలవు. ప్రజలు తమ బాధ్యతలను అవగాహన చేసుకొని ప్రభుత్వంతో సహకరించాలి."

ఈ పథకాన్ని మంజూరుచేసినందుకు మంత్రికి పార్లమెంటు సభ్యుడు శ్రీ సి. చాలారెడ్డి శాసనమండలి సభ్యుడు శ్రీ వి. ఆదినారాయణ కృతజ్ఞత చెప్పారు. ఇది చాలా చిన్న పథకమే అయినా ముమ్మరంగా దీని ఫలితం ఇంకా చాలా సౌకర్యాలు వీ న కూడు తివన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. సుబ్బారావు వందన సమర్పణచేశారు.

తాళ్ళపల్లి వంతెన ప్రారంభోత్సవం

సుమారు రు 2 లక్షల ఖర్చుతో నిర్మించిన తాళ్ళపల్లి వంతెనకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ మూడున్నర సంవత్సరాల కిందట నాగార్జునసాగరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన తరువాతి ఈ ప్రాజెక్టు పనిచాలా జరిగిందనీ ఈ పనులకు ఇంతివరకు సుమారు రు 21 కోట్లు వెచ్చించామనీ నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్వహణ మండలి ప్రధానాధికారి శ్రీ చక్రవర్తి వివరించారు. యాభై అరవై మైళ్ళ పొడవుల కాలవ తివ్వకం పనిజరుగుతోందన్నారు సభకు పబ్లిక్ శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతి వహించారు. మొదట అనుకున్న దానికంటే తక్కువ ఖర్చుతో తక్కువ వ్యవధిలో ఈ వంతెన నిర్మాణం పనిపూర్తి చేసినందుకు ఇంజనీర్లను మంత్రి అభినందించారు. ఈ లెఖ్ఖన ప్రాజెక్టు నిర్మాణం పని కూడా మొదట అనుకున్న దానికంటే త్వరగా పూర్తి అయ్యేటట్లు కనిపిస్తున్న దన్నారు.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటినుంచి జరిగిన అభివృద్ధి పనులను ఆర్థికమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బు తక్కువగా ఉన్నది. ప్రాజెక్టుల నిర్మాణానికి ఇంకా ఎక్కువడబ్బు కేటాయించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోందన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ రహమాన్ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సూడాన్ ప్రభుత్వంపై కమ్యూనిస్టుల కుట్ర

కైరో, జూన్ 3: భారతదేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడినట్లు, ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కమ్యూనిస్టులు పన్నిన కుట్ర బహిర్గతం కావాలనే, దీనిని తొలగించనున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

సుడాన్ సమాచారశాఖామంత్రి మేజర్ జనరల్ మహమ్మద్ తలాత్ ఫిద్వాన్ ద్వారా యీ సమాచారం తెలిసినట్లు కైరో వార్తాపత్రిక 'అల్ అక్బర్' పేర్కొడి చేసింది. ఈ కుట్ర సందర్భంలో 22 మంది పౌరులు, 18 మంది అధికారులు, అయిగురురు యన్. సి. వోలు అరెస్టు అయి వారని, ఖార్టూమ్‌లోను, ఆ చుట్టుపట్లఉన్న సైనికదళాలు, ఎలాంటి జాడిని అయినప్పటికి అణచివేయటానికి సిద్ధంగా ఉన్నాయనీ మేజర్ జనరల్ తలాత్ స్పష్టం చేశారు.

ఉర్దూ రచయితలకు బహుమతులు

హైదరాబాదు, జూన్ 2: ఉర్దూ సలహాసంఘం సిఫార్సు మనుసరించి 1959 60 సంవత్సరానికి తొమ్మిది మంది ఉర్దూ కవులు, రచయితలకు రెండు వేల రూపాయలవరకు నగదుగా బహుమతులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ నిశ్చయించారు.

విస్తృతంగా టోకు వ్యాపారం

(1 వ పేజీ తరువాయి)

విధంగా సమకూర్చాలికి అనే విషయాన్ని గురించి చాలా స్పష్టంగా చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది. తృతీయ ప్రణాళికా కాలంలో రు1500 కోట్లనుంచి 2000 కోట్లదాకా పన్నులు వేయటం అవసరం కావచ్చునని భావిస్తున్నారు. విదేశీ సహాయ అవసరాలు, యీ ప్రణాళికలో ఎంత అయిందో మూడవ ప్రణాళికలో యించుమించు అంతే కావచ్చునని చెప్పున్నారు. ప్రస్తుత ప్రణాళిక ముగిసేవరకి విదేశీ సహాయం, రెండు వేలకోట్ల రూపాయల దాకా పోతుందని అంచనా వేశారు.

పన్నులతో నిమిత్తం లేకుండా ప్రణాళికకు సొంత సంపత్తిని సేకరించటాన్ని గురించి గూడా యీ సదస్సు చర్చించింది. ముఖ్యంగా నిర్బంధ పొదుపుపద్ధతిపై చర్చ జరిగింది. దేశంలో దాచిఉంచిన బంగారాన్ని సేకరించే ఆలోచన గూడా జరిగింది. మొత్తంమీద యీ ఆలోచనను సదస్సు ఆమోదించిందనీ, అయితే దీనికోసం నిర్దిష్టమైన పథకాన్ని దేనినీ యింకా రూపొందించలేదనీ తెలుస్తున్నది. ప్రణాళికకు కావలసినచాలాభారం విదేశీ సంపాదించటానికి యీ సదస్సులంతా ఒక ఆలోచన చేశారు. కొన్ని నిర్దిష్ట వస్తువులను తీసుకొని, టోకువ్యాపారం చేయటంద్వారా ప్రభుత్వం యీ ద్రవ్యాన్ని ఆర్జించాలని వీరు సూచించినట్లు కన్పిస్తున్నది.

పరిశ్రమలలో ప్రభుత్వ, పెట్టుబడిదారీరంగాలు నిర్వహించవలసినపాత్రను గురించి తరువాతి చర్చ జరిగింది. యీ రెంటికీ వైరుధ్యం ఏమీలేదనీ, యిది రెండూ పరస్పరం ఒకదానికొటి అనుబంధంగా పనిచేసే వేనని, ప్రణాళికా సదస్సు స్పష్టంచేసింది. భారతదేశంలో ప్రభుత్వరంగం అనుకున్నదానికంటె బాగానే పనిచేసిందని ప్రధాని శ్రీ నెహ్రూ యీ చర్చల్లో చెప్పినట్లు తెలుస్తున్నది. ఫలానా ఫలానా పరిశ్రమలు పెట్టుబడిదారీ రంగంలో ఉంటాయని నిర్దేశించి, మిగతా వాటిని ప్రభుత్వ రంగానికి వదిలివేసేటట్లు, భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని సవరించాలని ఒక సూచన జరిగినట్లు భావిస్తున్నారు.

ప్రధానమైన భారీపరిశ్రమల నిర్మాణం యిదేవిధంగా ముందు గూడా కొనసాగుతుందనీ, దీనితోపాటు వ్యవసాయ ఉత్పత్తికి, గ్రామాల్లో లఘు, మధ్యమిక పరిశ్రమల స్థాపనకు కూడా ప్రాధాన్యం యివ్వబడుతుందనీ యీ చర్చల ధోరణినిబట్టి అవగతం అవుతున్నది.

తృతీయ ప్రణాళికా కాలంలో జాతీయాదాయాన్ని ఏటా 6 శాతం చొప్పున వృద్ధిపరచటమే మూడవ ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. ఏడాదికి యింత ఉత్పత్తి కావాలని నిర్దేశించే లక్ష్యాలను పాటించటంలో, ఎంతపని జరిగిందీ అంచనా వేయటానికి తృతీయ ప్రణాళికలో కొత్తగా ఒకయంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. మొత్తం ప్రణాళికా కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని యీ లక్ష్యాలను నిర్దేశిస్తారు.

లోక్‌సభ ఎన్నిక: కాంగ్రెస్ గెలుపు

సిమ్లా, జూన్ 3: లోక్ సభకు మహాసు నియోజకస్థానంనుంచి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. ఎస్. రాహుల్ గెలుపొందారు.

జనరల్ ఎన్నికలప్పుడు ఈ స్థానంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వై. ఎస్. పరమార్ ఎన్నిక అయినారు. కాని దోమిలాను ఆయన ఎన్నిక రద్దు చేయబడింది. అందుచేత ఈ ఉపఎన్నిక జరిగింది.

శ్రీ రాహుల్‌తో ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల అభ్యర్థులు పోటీ చేశారు. ప్ర. సో. పార్టీ అభ్యర్థి శ్రీ హీరాసింగ్ పాలేకంటే శ్రీ రాహుల్‌కి 8 వేల వోట్లు ఎక్కువ వచ్చాయి. కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ కామేశ్వర్ పండిట్ ధరావతు కోల్పోయారు.

బంటూ స్వపరిపాలనబిల్లు

కేప్‌టౌన్, జూన్ 3: బంటూ స్వపరిపాలని బిల్లును దక్షిణాఫ్రికా పార్లమెంటు నేడు ఆమోదించింది.

భారత్ పాకిస్తాన్ కాలవ తగాదా

ఆగస్టులో వల్లి త్రైపాక్షిక సమావేశం జరిగే సూచన

కరాచీ, జూన్ 3: భారత్ పాకిస్తాన్ల కాలవ తగాదా తుది పరిష్కారం నిమిత్తం వచ్చే ఆగస్టులో ఈ ఉభయ దేశాల ప్రతినిధులూ, ప్రపంచబ్యాంకు ప్రతినిధులూ సమావేశం కావచ్చునని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ సమావేశం ఎక్కడ జరగాలన్నది ఇంకా నిర్ణయం కాలేదనీ, లండన్లోనో, వాషింగ్టన్‌లోనో జరగవచ్చునని ఆ వర్గాలవారు అన్నారు.

ప్రపంచ బ్యాంకు తయారుచేసిన కొత్త పథకం ఆధారంగా భారత్ పాకిస్తాన్సమస్య ఒక ఒడంబడికను కుదర్చటమే ఈ సమావేశంలో జరిగే పని అని కూడా వారు అన్నారు.

ఈ కొత్త పథకాన్ని అమలు జరపటానికి కావలసిన 427 కోట్ల రూపాయలను సమకూర్చటానికి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్ ఇప్పుడు బ్రిటన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా ప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపుతున్నారు. జపాన్, న్యూజీలాండ్, పశ్చిమ జర్మనీ లనుంచికూడా ఆయనఇందుకుసహాయం కోరవచ్చునని అనుకొంటున్నారు.

శ్రీ బ్లాక్ ఇటీవలే ఈ పథకం గురించి భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపిన సంగతి తెలిసింది.

నెహ్రూ ఆనందభవనంలో గడిపిన రోజుల స్మృతి

ఉదకమండలం, జూన్ 3: ప్రధాని శ్రీ నెహ్రూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ తమ తండ్రి తాతలకు చెందిన 'ఆనందభవనం'లో రెండుదశాబ్దాలకు పూర్వం గడిపిన రోజులు ఈ వేళ స్మరించుకొన్నారు. అప్పట్లో తమ గృహనిర్వాహకులుగా ఉన్న కుమారి అన్నా ఆంస్వాల్డ్‌ను ఈఉభయులు సేడు దర్శించారు.

కుమారి అన్నా ఆరన్స్ హోల్డ్ వయసు 77 సంవత్సరాలు. ఆమె కొండగిరిలో నివాసం నిర్వర్తించారు. శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిర అమె గృహానికి వెళ్ళి ఆమెతో కొంతసేపు గడిపారు.

ఆంధ్రబ్యాంకు ఉద్యోగి హత్యానేరం:

విజయకుమార్‌ను సెషన్సుకు పంపాలని అభ్యర్థన

మద్రాసు, జూన్ 3: ఆంధ్రాబ్యాంకు ఉద్యోగి శ్రీయం. సూర్యనారాయణ హత్యానేరంలో రెండవ ముద్దాయి విజయకుమార్ నిన్న ఈ నేరం సందర్భంలో నేరారోపణలన్నింటినీ నిరాకరించాడు.

నేరస్థునిపై నేరం రుజువు చేయటానికి అవసరమైన సాక్షుల విచారణపూర్తి అయినట్లు ప్రాసిక్యూషన్‌వారు ప్రకటించారు.

మాజిస్ట్రేటు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ నేరస్థుడు ఇల్లా చెప్పారు:

"సూర్యనారాయణ హత్య జరిగిన రోజున నేను ఉదయం 8 నుండి సాయంత్రం 5 వరకు సౌకార్‌పేటలో వున్నాను. ఆరోజున ప్రాణ్‌లాల్ దగ్గరకు 40లు తీసుకొని నారాయణస్వామికి ఇచ్చినమాట నిజమే. అయితే అప్పుడు గోగిందర్ నాతో వున్నాడు నేదే అసత్యం నారాయణస్వామికి పైకంఇచ్చినట్లు పోయాను. సౌకార్‌పేటలో నే వున్నాను. అజిత్ సింగ్ నా గురించి చెప్పిందంతా శుద్ధఅబద్ధం. నవంబరు 14వ తేదీన అజిత్ సింగ్ రు కౌణం నుండి ఉదయం 8గంటలకు వస్తు, గోగందర్ సు నారాయణస్వామి తన కారులో తీసుకొని వెళ్ళాడన్నది నిజంకాదు. కత్తులు కొనేనిమిత్తం నేను మూర్‌మార్కెటుకు వెళ్ళాలేదు. 'శోభా'బట్టల గుడాణంలో కొత్తబట్టలను 14 వ తేదీ నా కొన్నాను. ప్రదీప్‌కుమార్ ఇంటివద్ద బట్టలు మార్చుకున్నమాట నిజమే. నెత్తురు మరకలున్న బట్టలను నేను ఎక్కడా వదలలేదు. నల్లపాంటు, నల్లసిల్కుచొక్కామాత్రం నావనీ, మిగిలినవస్తువులు నావికావని ప్రాసిక్యూషన్‌వారే చెపుతున్నారు. ఆ రోజంతా ఎ.వి.యం. వారికి ఎక్స్ట్రాలను ప్రోగుచేస్తూ సౌకార్‌పేటలోనే వున్నాను. దామోదరం, సాగర్ అనే వారు వచ్చి సాయంత్రం స్టూడియోవానులో నన్ను తీసుకొని వెళ్ళారు. సా 7-30 గంటలకు అజిత్ సింగ్ రుకౌణానికి వెనుకగవున్న నాగదికి వెళ్ళాను. ఆరోజున అజిత్ సింగ్‌కు రుగ్లు ఇంటిఅద్దెక్రిందఇచ్చాను. సూర్యనారాయణ హత్యగూర్చి నాకే మీ తెలియదు. రిషీవాడు తంగవేలు చెప్పిన దంతా అబద్ధం. వాడిని నేను చూడనే లేదు- ఓషియానిక్ హోటలుకు వెళ్లనే లేదు. అది ఎక్కడవుందో కూడా తెలియదు.

పాపామాన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రాంసింగ్ నన్ను అరెస్టుచేశారు. మా ఇంటినుండి వాటా దస్తావేజును కూడా స్వాధీనం చేసుకున్నారు. నేను మరొకరు కలిసి జెర్రూట్ అండ్ కానింగ్ ఇండస్ట్రీ ప్రారంభించాం."

ఇవ్వాళ రెండవ రాజధాని మాజిస్ట్రేటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ రామనాథన్ ఈ నేరస్థునిమీద కుట్ర, అపహరణ, హత్యానేరం కూడా మోపాలని కోరారు.

"సూర్యనారాయణ హత్య జరిగినరోజు తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 5 వరకు సౌకార్‌పేటలో వున్నాను. ఆరోజున ప్రాణ్‌లాల్ దగ్గర రు. 40లు తీసుకొని నారాయణస్వామికి ఇచ్చినమాట నిజమే. అయితే అప్పుడు గోగిందర్ నాతో వున్నాడు నేది అసత్యం నారాయణస్వామికి పైకంఇచ్చినట్లు పోయాను. సౌకార్‌పేటలో నే వున్నాను. అజిత్ సింగ్ నా గురించి చెప్పిందంతా శుద్ధఅబద్ధం. నవంబరు 14వ తేదీన అజిత్ సింగ్ రు కౌణం నుండి ఉదయం 8గంటలకు వస్తు, గోగందర్ సు నారాయణస్వామి తన కారులో తీసుకొని వెళ్ళాడన్నది నిజంకాదు. కత్తులు కొనేనిమిత్తం నేను మూర్‌మార్కెటుకు వెళ్ళాలేదు. 'శోభా'బట్టల గుడాణంలో కొత్తబట్టలను 14 వ తేదీ నా కొన్నాను. ప్రదీప్‌కుమార్ ఇంటివద్ద బట్టలు మార్చుకున్నమాట నిజమే. నెత్తురు మరకలున్న బట్టలను నేను ఎక్కడా వదలలేదు. నల్లపాంటు, నల్లసిల్కుచొక్కామాత్రం నావనీ, మిగిలినవస్తువులు నావికావని ప్రాసిక్యూషన్‌వారే చెపుతున్నారు. ఆ రోజంతా ఎ.వి.యం. వారికి ఎక్స్ట్రాలను ప్రోగుచేస్తూ సౌకార్‌పేటలోనే వున్నాను. దామోదరం, సాగర్ అనే వారు వచ్చి సాయంత్రం స్టూడియోవానులో నన్ను తీసుకొని వెళ్ళారు. సా 7-30 గంటలకు అజిత్ సింగ్ రుకౌణానికి వెనుకగవున్న నాగదికి వెళ్ళాను. ఆరోజున అజిత్ సింగ్‌కు రుగ్లు ఇంటిఅద్దెక్రిందఇచ్చాను. సూర్యనారాయణ హత్యగూర్చి నాకే మీ తెలియదు. రిషీవాడు తంగవేలు చెప్పిన దంతా అబద్ధం. వాడిని నేను చూడనే లేదు- ఓషియానిక్ హోటలుకు వెళ్లనే లేదు. అది ఎక్కడవుందో కూడా తెలియదు.

పాపామాన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రాంసింగ్ నన్ను అరెస్టుచేశారు. మా ఇంటినుండి వాటా దస్తావేజును కూడా స్వాధీనం చేసుకున్నారు. నేను మరొకరు కలిసి జెర్రూట్ అండ్ కానింగ్ ఇండస్ట్రీ ప్రారంభించాం."

కొండ్రావుపల్లె గ్రామపంచాయతీ

కొల్లాపురం, మే 31 : కొల్లాపురం తాలూకా కొండ్రావుపల్లె గ్రామపంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు: శ్రీయుతులు శేషయ్య, రామస్వామి, కొండా కిష్టారెడ్డి, పాలాది రాములు గారలు. వీరందరూ కాంగ్రెసు అభ్యర్థులు. వీరితో పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థులు ఓడిపోయినారు.

ఉస్మానియా కాలేజి కర్నూలు

(తిరుపతి ఎస్. వి. యూనివర్శిటీకి అనుబంధము)

కాలేజి 1959 జూన్ 15 వ తేదీ సోమవారం తెరువబడును. ఇందులో బి. యు. సి., బి ఎస్ సి., బి. ఎ. (స్పెషల్ & జనరల్) కోర్సులకు విద్యబోధింపబడును. అన్ని సబ్జక్టులు గలవు. ఇతర వివరములు కాలేజి ప్రాస్పెక్టస్ నుండి తెలిసికొనవచ్చును. దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కావలసిన వారు 0.50 నయా పైసలు చెల్లించి కాలేజి ఆఫీసునుండి పొందవచ్చును. కర్నూలు పైలపలనుండువారు హాస్టలు భవనములకూడా చేరేట్లు 0-58 నయా పైసలు ఎం. ఓ. పంపవలెను. హాస్టలు ఆర్డరు కూడా అంగీకరింపబడును. ఉత్తరప్రత్యుత్తరాలన్నియు ప్రిన్సిపాల్, ఉస్మానియా కాలేజి, కర్నూలు (ఎ. పి.) కి పంపవలెను. ఇంటర్మీడియెట్ తప్పినవారు ప్రతి పాఠ్యములో 25% మార్కులు పొందియున్న యెడల మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు లోని మొదటి తరగతిలో చేర్చుకొనబడుదురు. ఇంటర్మీడియెటు పరీక్ష అయినవారు, మూడు సంవత్సరాల డిగ్రీకోర్సులోని రెండవ తరగతిలో చేర్చుకొనబడుదురు.

జి. నారాయణరావు
ప్రిన్సిపాల్

వ్యాగ్లే
సెకండ్ ప్రారంభం
మా 11-30, 6-30 రా॥ 9-30
ఫోన్ : 86266

కలకత్తాలో అయిదు వారములున్నూ బొంబాయిలో ఆరువారములు అద్భుతంగా నడచిన చిత్రం నేడు మద్రాసు వస్తోంది. మీరు తప్పక చూడండి. మొదటినుండి చివరవరకు కదలకుండా వుండి. 87 నిముషాలు అద్భుతం మీద అద్భుతం చూచి విస్తుపోయెదరు.

వార్నర్ బ్రదర్స్
CHASE A CROOKED SHADOW
(చేస్ ఎక్రాకెడ్ షాడో)
* రిచ్చర్డ్ టాడ్, * అనీరాక్ స్టర్.
(అందరు చూచి ఆనందింపదగినది)
ప్రత్యేక ఆకర్షణ
మెట్రో న్యూస్
ప్లానులు సిద్ధం-అడ్వాన్సు బుకింగు

కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

అమరావతిరోడ్ :: గుంటూరు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వములచే B. E. లేక B. Sc. (Engg.) డిగ్రీలకు సమానమగు రిక్గ్నయిజు కొబడిన A, M. I. E. పరీక్షలన్నింటికి అవసరమైన Studentship - Section A; Section B పరీక్షలకు అనుభవము, గొప్ప విద్యార్థి తరగతిగల ఇంజనీర్లు, ప్రొఫెసర్లచే మంచి శిక్షణ, అప్రంటిస్ షిప్పు, ప్రాక్టికల్ ట్రయినింగు ఇచ్చుచున్న కాలేజి. Inter Ist year B. Sc., 3 years Degree Courses B. A., B. Sc. విద్యార్థులకు (ఇంటర్ P. U. C, M. P C. తో ప్యాసై వుండాలి) 3 సం॥ లు P. U. C. మేథ మెటిక్సు ఫిజికల్ సైన్సుతో ప్యాసైనవారికి 4 సం॥ల కోర్సు మా అధ్యాపకవర్గముయొక్క శిక్షణానుభవము, ప్రత్యేక శ్రద్ధ మీ విజయమునకు గ్యారంటీ ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారములకు రు. 1 పంపుడు.

శ్రీ బి. ఎ. చౌదరి, B. Sc. (Engg.) Edin M. I. E.
శ్రీ ఎస్. ఎల్. నారాయణ, B. E. (Hons), A. M. I. E. (India)
శ్రీ జి. వి. చలపతిరావు B.Sc.(Engg) A. M. I. E. (India)
A.M.A.S.C.E.(Newyork)A.M. Power (Engineering, Simla)
శ్రీ కెప్టన్ ఎం జి. రాజు, M.I.E.(India
శ్రీ బి. ఎస్. రామచంద్రరావు, M.Sc.
శ్రీ బి. హనుమంతరావు, B.A. B.Sc. (Engg) London A.M.I.E.(India
శ్రీ ఎ.వి.యస్. రావ్, M.Sc.
శ్రీ టి. సూర్యనారాయణరావు, C.E. A.M.I.E. (India)
శ్రీ వై. యం. శర్మ, M. A. B. E. D.
శ్రీ వి. యస్. నారాయణ, M. A.
శ్రీ యం. ప్రసాదరావు, M. A.
శ్రీ ఎం. వి. కృష్ణారావు, U. S. E.
శ్రీ ఎ. ఈశ్వర్, B. E.

టి. సూర్యనారాయణరావు, C.E.A.M.I.E (India), ప్రిన్సిపాల్.

రాఘవ ట్యూటోరియల్ కాలేజి,

స్థాపితం: 1938
ప్రకాశం రోడ్డు, విజయవాడ - 2.
B A., INTER, P. U. C., MATRIC & S. S. L. C.
హాస్టలు :: హాస్టలు ట్యూషను
నిబంధనావళి : 25 న. పై.
వి. వి. ఆనందరావు,
ప్రిన్సిపాల్.

బాపట్ల తాలూకా వేటపాలెం పంచాయితీ,

టెండరు నోటీసు

వేటపాలెం పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే, యీ క్రింది పనులకు 15-6-59 తేదీ సా॥ 4 గంటలవరకు, నిర్ణయింపబడిన ఫారములో సీలు వేసిన టెండరు తీసుకొనబడును. అదే దినమున సా॥ 4.30 గం.లకు దాఖలు కొబడిన టెండర్లు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే తెరువబడును. టెండరు షరతులు పంచాయితీ ఆఫీసులో ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తము	వెల్లించవలసిన టెండరు డిపాజిట్టు
1. పోలింగ్ బేస్ వద్ద స్వామి ఆలయము నిర్మాణ, జి. బి. సి. రోడ్డునుండి లెట్రీనువరకు మెటలుతో గ్రావెలు వేయుట	రు. 3400	రు. 170
